

## పూలంచు పరికిణీలు

వానొస్తే నేలలో పదును చూసి దుక్కిదున్నుతాడు రైతు. అదను చూసి విత్తు నాటతాడు. కానీ, పశ్చిమ బెంగాల్‌లో చినుకుపడితే పంట ఇంటికొచ్చినట్టే. ఇది నేలమీద పండేది కాదు. నీటి మీద తేలియాడేది. ఈ కలువ పూల కాపు కోసం ఏడాదంతా కాచుకొని ఉంటారంతా! గంగానదీ పరివాహకంలోని చిత్తడి నేలల్లో వికసించే ఈ కలువలు ఎందరి ఆకలినో తీరుస్తున్నాయి. స్థానిక ప్రజలు వీటిని సేకరించి మార్కెట్లకు సరఫరా చేస్తుంటారు. చిత్తడి నేలలో తెగింపుతో దిగి కలువలను తెంపుతున్న అతివల జీవితాలపై ఫొటోగ్రాఫర్ శిబాసిష్ సాహా లెన్స్ సారిస్తే.. ఇదిగో ఇలా పుష్పవిలాసం ఆవిష్కృతమైంది.